సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శుక్రవారం, ఏప్రిల్ 26, 2024
డిజిటల్

'నేను ఒక్కటే చెబుతున్నా. ఇవాళ రైతుల గుండెల్లో, తెలంగాణ ప్రజల గుండెల్లో కనిపించేది కేసీఆర్. కేసీఆర్ గుండె చీలిస్తే కనిపించేది తెలంగాణ. నా ప్రాణం ఉన్నంత వరకు, భగవంతుడు నాకు శక్తి ఇచ్చినంత వరకు ఇక్కడ రైతులకు గానీ, ఎవరికైనా గానీ మోసం జరిగితే.. అన్యాయం జరిగితే నిద్రపోను. భూమి ఆకాశం ఒకటి చేసి పిడుగులుపడ్డంత పోరాటం చేస్తా. ఈ దొంగ హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించింది. చల్లగా ముందుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి.. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖచ్చితంగా గెలవాలి. మీ అందరినీ కోరుతున్నా. కార్యకర్తలు, నాయకులు అందరూ క్యామ మల్లేశ్‌ను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. ఈ రోజు చూపించిన ఉత్సాహాన్ని ఏడు నియోజకవర్గాల్లో మే 13వ తేదీ వరకు చూపించి.. కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి అని కేసీఆర్ అన్నారు.

- తెలంగాణ ప్రభ, భువనగిరి



## నా గుండెని చీలిస్తే కనిపించేది

2 లో..

# తెలంగాణే!

## ప్రాణం ఉన్నంత వరకు అన్యాయం జరుగనివ్వ : కేసీఆర్

రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..

ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్ : 99854 44342



## బిడ్డ బెయిల్ కోసం బీజేపీకి కేసీఆర్ మద్దతిస్తున్నారు : రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రభ, రాజేంద్రనగర్ : తన బిడ్డకు బెయిల్ రావడం కోసం కేసీఆర్ బీజేపీకి మద్దతిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన రాజేంద్రనగర్‌లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చేవెళ్లలో బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను బరిలోకి దింపినప్పటికీ వెనుక నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. కారు తుప్పుపట్టి పోయినందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇప్పుడు బస్సు యాత్ర అంటూ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలు కారును షెడ్డుకు పంపించారని ఎద్దేవా చేశారు. షెడ్డుకు పోయిన కారు తుప్పుపట్టిందని... ఇక అది బయటకు రాదన్నారు. కేసీఆర్ దాదాపు పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాడని, కానీ ఏనాడూ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదన్నారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీలో కూర్చొని తనకు ఇష్టం వచ్చింది మాట్లాడారని విమర్శించారు. అసలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో కేసీఆర్‌ను నమ్మేవారు ఉన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో నరేంద్ర మోదీ పదేళ్లు అధికారంలో ఉన్నారని... కానీ ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదని విమర్శించారు.



## నేడే సయ్యద్ షా రాజన హుస్సేన్ దర్గా సందాల్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధి లోని పాత ఎక్లాస్ పూర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన రోజా పూర్ శివారులో ఉన్న (సైదు రాజుల గుడి సందాల్) సయ్యద్ షా రాజున హుసేని దర్గా వద్ద శుక్రవారం నాడు ప్రారంభమై తున్నాయని దర్గా పెద్దలు పాత్రికేయులతో తెలిపారు. పవిత్ర మాసమైన రంజాన్ పండగ జరుపుకున్న తర్వాత 16 లేదా 17 రోజులలో ఈ దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేసి సందాల్ గ్రంథాలను పండుగ. వాతావరణం లో ఏర్పాటు చేసుకొని ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. మాజీ సర్పంచ్ హైమద్ హుస్సేన్ ఇంటి నుండి సందాల్ బయలుదేరి దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రంథాలను ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా గ్రంథాలను నిర్వహించడం జరుగు తుందని దర్గా యాజమాన్యం కమిటీ సభ్యులు తెలిపారు. సందాల్ గంధాలు శుక్ర శని వారాలలో నిర్వహిస్తామని అన్నారు మండలం లోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సందాలను విజయవంతం చేయాలని దర్గా యాజమాన్య కమిటీ సభ్యులకు కోరారు.



## బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలి పించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీని మరోసారి ప్రధానమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ ను గెలిపించి నరేంద్ర మోది కి కానుకగా ఇవ్వాలని పిలుపుని చ్చారు. ప్రజలు బీజేపీకి ఓటువేసి ఆశీర్వదించా లని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ,బూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు ,శక్తి కేంద్రం ఇంచార్జీ లు,మండల కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నా గుండెని చీలిస్తే కనిపించేది తెలంగాణే!

## ప్రాణం ఉన్నంత వరకు అన్యాయం జరుగనివ్వ : కేసీఆర్

**తెలంగాణ ప్రభ, భువనగిరి :** నా గుండెని చీలిస్తే కని పించేది తెలంగాణేనని.. ప్రాణం ఉన్నంత వరకు.. భగ వంతుడు శక్తి ఇచ్చినంత వరకు ఇక్కడ రైతులకు గానీ.. ఎవరికైనా గానీ మోసం జరిగినా.. అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. భువనగి రిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'వాగ్దానాలు భంగం చేసి రైతాంగం నోట్లో మట్టికొట్టి.. నిరుద్యోగ యువకులకు మెగా డీఎస్సీ దగా చేసి మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. దయచేసి మిమ్మల్ని అందరీ కోరుతున్నా. ఇవాళ తెలంగాణ ప్రజలకు, తెలంగాణ కాంగ్రెస్‌కు పంచాది పడ్డది. తెలంగాణ ప్రజల తరపున కొట్లాడేది ఎవరు? ప్రజల తరపున కొట్లాడేది ఎవరూ.. కేసీఆ రేనా? అని అనగా.. జనం కేసీఆరేనని నినదించారు.



**'భగవంతుడు తెలంగాణ కోసమే పుట్టిచ్చిండు..'**

'నేను ఒకటే మాట మనవి చేస్తున్నా. భగవంతుడు నన్ను తెలంగాణ కోసమే పుట్టించిండు. ఈ తెలంగాణ ఎట్టిపరిస్థితుల్లో సమైక్యవాదుల చేతుల నుంచి విముక్తి కావాలని.. నా ప్రాణంపెట్టినా ఫర్వాలేదని ఆనాడు బయలుదేరారు. ఆ నాడు ఎవరూ రాలేదు. యువకులు, విద్యార్థులు, మహిళలంతా కదిలితే బ్రహ్మాండమైన ఉప్పెన అయ్యింది. రాష్ట్రం తెచ్చుకున్నాం. పదేళ్లు మంచిగ చేసుకున్నాం. నీళ్లు తెచ్చుకున్నాం. కరెంటు బాగా చేసుకున్నాం. ప్రాజెక్టులు కట్టుకున్నాం. ఉన్నంతలో అందరినీ కాపా డుకుంటున్నం. ఆ విధంగా ముందుపోయాం. మొన్న ఓ సుడిగాలి.. దుర్మార్గపు గాలి వచ్చింది. బీఆర్ఎస్ ఓడిపోయింది నాకు బాధలేదు. పార్టీ అంటే ఓడినా.. గెలిచినా ప్రజల్లో ఉండాలి.. ప్రజల కోసం పని చేయాలి. అదే పార్టీ. ఇవాళ తెలంగాణలో లక్షల మంది క్యాడర్ బీఆర్ఎస్‌కు ఉంది' అని తెలిపారు.

**కాంగ్రెస్ మెడలు వంచాలంటే బీఆర్ఎస్ గెలవాలి..**

'నేను ఒక్కటే చెబుతున్నా. ఇవాళ రైతుల గుండెల్లో, తెలంగాణ ప్రజల గుండెల్లో కనిపించేది కేసీఆర్. కేసీఆర్ గుండె చీలిస్తే కనిపించేది తెలంగాణ. నా ప్రాణం ఉన్నంత వరకు, భగవంతుడు నాకు శక్తి ఇచ్చినంత వరకు ఇక్కడ రైతులకు గానీ, ఎవరికైనా గానీ మోసం జరిగితే.. అన్యాయం జరిగితే నిద్రపోను. భూమి ఆకాశం ఒకటి చేసి పిడుగులుపడ్డంత పోరాటం చేస్తా. ఈ దొంగ హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించింది. చల్లగా ముందుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి.. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖచ్చితంగా గెలవాలి.



మీ అందరినీ కోరుతున్నా. కార్యకర్తలు, నాయకులు అందరూ క్యామ మల్లేశ్‌ను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. ఈ రోజు చూపించిన ఉత్సాహాన్ని ఏడు నియోజకవర్గాల్లో మే 13వ తేదీ వరకు చూపించి.. కారుగుర్తుకు ఓటేసి క్యామ మల్లేశ్‌ను భారీ గెలిపిం చాలి. కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మీతో ఉంటాడని.. మీ కోసమే ఉంటడని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నా. జై తెలంగాణ!' ప్రసంగాన్ని ముగించారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## కోరుట్ల మండల బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన బూతు స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామా బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని అందుకు అనుగుణంగా బూతు కమిటీలను వేసుకోవాలని బూతు స్థాయి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత విద్యుత్ మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటిని ప్రజలకు చేరవేయాలన్నారు.

అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి నాయకులను ఇప్పటి నుండే తమ కార్యాచరణ రూపొందించుకొని గెలుపుకు అనుకూలంగా ఓటర్లను మలుచుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ కుమార్, అకారపు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, కల్వకుంట్ల సుజిత్ రావు, చెన్నమనేని శ్రీనివాస్ రావు, జంగిలి వెంకటి, కిసాన్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేందర్ రెడ్డి, ఆకుల లింగారెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, కోరుట్ల నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, చింతకుంట సంజీవరెడ్డి, పన్నాల అంజిరెడ్డి, నక్క సుధీర్, ఎం పి టి సి లు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, బర్ల సాయన్న, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిట్మెంట్ 40 శాతానికి పైగా ఇవ్వాలి

## పీఆర్‌సీ.చైర్మన్‌కు నివేదించిన పెన్షనర్ల అసోసియేషన్




**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పీ.ఆర్.సి.కమిషనర్ తో తమ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో చర్చించిన పెన్షనర్ల ప్రయోజన విషయాలను ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సంఘ ప్రతినిధులకు వివరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 40 శాతం పైగా ఫీట్మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వంనకు సిఫార్సు చేయాలని ,పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్య, వైద్యం, వంటి అత్యవసర ఖర్చులను దృష్టిలో ఉంచుకొని 2023 జులై నుండి పెండింగులో ఉన్న మూడు డి.ఏ.లు కలిపి మొత్తం 44 శాతం ఫీట్మెంట్ కు తగ్గకుండా సిఫార్సు చేయాలని కోరామన్నారు.

అదేవిదంగా అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాల్సిన అవసరం పై,పెన్షన్ కమ్యూటేషన్ సైతం 15 ఏళ్లనుండి 12 ఏళ్లకు తగ్గించాలని సిఫార్సు చేయాలన్నారు. కనీస పెన్షన్ రూ.30 వేలు ,అంత్యక్రియల ఖర్చులు రూ.60 వేలకు పెంచాలని,వైద్యభత్యం రూ.600 నుంచి రూ.6 వేలకు పెంచాలని,65 ఏళ్ళకే క్వాంటం పెన్షన్ మంజూరు,గ్రాట్యుటీ రూ.30 లక్షలకు పెంచాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్ నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో టీ ఉద్యోగుల జేఏసి, ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖలకు ప్రభుత్వమే భవనాలు నిర్మించి ఇవ్వాలని, తదితర పలు అంశాలపై చర్చించగా పీ ఆర్.సి.కమిషనర్ శివశంకర్ సానుకూలంగా స్పందించి నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శిలు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, మహిళా కార్యదర్శిలు కరుణ,విజయ లక్ష్మి ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శిజీ.రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత యుద్ధ ఉన్మాదమే లవ్ జీహాద్

**భారతదేశంలో లవ్ జీహాద్ అనేది అన్ని రాష్ట్రాలలో వ్యవస్థీకృతంగా నడుస్తోంది.యుద్ధాల ద్వారా గెలవలేమని గ్రహించిన ఇస్లామిక్ జీహాది సంస్థలు ఎంచుకొన్న పంథాయే లవ్ జీహాద్. 2047 నాటికి భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడానికి UIRC,నిషిద్ధ SIMI,AIML,AIMIM.MOVEMENT FOR PEACE AND JUSTICE,PFI అనేక సంస్థలు కృషి చేస్తూనే ఉన్నాయి.**




లవ్ జీహాద్ నిజమేనా అనే ప్రశ్నకు అవుననే సమాధానం వస్తుంది. గతంలో ఇస్లాం వ్యాప్తి కోసం ఇతర దేశాలను జయించినప్పుడు అక్కడివారిని ఇస్లాంలోకి మార్చటం, ఒప్పుకోని వారిని దారుణంగా చంపటం, స్త్రీలను సెక్స్ బానిసలుగా తీసుకెళ్లటం. కొంతమంది పురుషులను నపుంసకులుగా మార్చటం, జరిగిందని చరిత్ర చెబుతోంది. ఇప్పటికి ISIS, BOKOHA-RAM, AL-QUIDA, HAMAS లాంటి ఇస్లామిక్ తీవ్రవాద సంస్థలు ఇదే ఫంథా కొనసాగిస్తున్నాయి.

మత ప్రాతిపదికన భారతదేశం విభజించబడ్డాక, పాకిస్తాన్ మరియు బాంగ్లాదేశ్ లలో హిందువుల జనాభా వేగంగా తగ్గిపోయింది.ఇప్పుడు ఇస్లాం మత వాదుల దృష్టిలో భారతదేశాన్ని కూడా ఇస్లామీకరణచేయాలి. అందుకు ఎన్నో ప్రణాళికలు మరియు పద్ధతులను ఉపయోగిస్తున్నారు. అందులో లవ్ జిహాద్ ఒకటి ఈ లవ్ జీహాద్ కు వారు ఎంచుకున్న ప్రదేశాలు.విద్యా సంస్థలు, పనిచేసే ప్రదేశాలు మొదలైనవి. ఈ మధ్య సెక్యులరిజం, మానవతావాదం, సామరస్యం అనే పదాల ద్వారా హిందువులలో ఒక గందరగోళ పరిస్థితిని సృష్టిస్తున్నారు అదేంటో పరిశీలిద్దాం.

1. తమ పండగలకి హిందువులను ముఖ్యంగా, హిందూ స్త్రీలను ఆహ్వానించటం. సామూహిక భోజనాలు ఏర్పాటు చేయటం. ఒక రిజిస్టర్ లో వచ్చిన వారి పేరు, అడ్రస్,సెల్ నెంబర్ సేకరించటం. కార్యక్రమం అనంతరం కొద్ది రోజుల తర్వాత హిందువుల ఇళ్లకు తమ స్త్రీలను పంపి హిందూ స్త్రీలను మచ్చిక చేసుకొని. హిందూ మహిళలను క్రమంగా తమ వైపు ఆకర్షించుకుని,లవ్ జిహాద్ లోకి దింపి,మతం మార్చి, పెళ్లి చేసుకొని,అధిక సంతానాన్ని కని, ఆ ప్రాంతాలపై తమ ఆధిపత్యం చెలాయించటం జరుగుతుంది.

2. తమ స్త్రీలను అనుమతించని వీరు, హిందూ స్త్రీలను మసీదు సందర్శన మరియు తమ గ్రంథాల పరిశీలన కోసం ఆహ్వానిస్తూ, వారిని భోజనాలకు పిలిచి వివరాలు సేకరించి యధాప్రకారంగా లవ్ జిహాద్ కొనసాగించటం చేస్తున్నారు.

3. హిందూ స్త్రీలను బహిరంగంగానే పెళ్లిళ్లు చేసుకొని, అమ్మాయి తరపు వారిని పెళ్లికి ఆహ్వానించి, వచ్చిన స్త్రీలతో చనువుగా మెదులుతూ తమ స్త్రీల ద్వారా పరిచయాలు పెంచుకొని క్రమంగా వారిని లవ్ జిహాద్ అనే ట్రాప్లోకి లాగుతున్నారు. ఇలా ప్రతి చోట కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారు.

4. స్కూళ్ళలో,కళాశాలలో సుశిక్షితులైన తమ అమ్మాయిలచే హిందూ అమ్మాయిలతో స్నేహం చేయించటం తర్వాత లవ్ జిహాద్ లోకి దింపటం చేస్తున్నారు.

5. ఇంజనీరింగ్&మెడికల్ కళాశాలలో చదివే హిందూ యువకులను కూడా ప్రేమ పేరుతో లవ్ జిహాద్ లోకి దింపడం,వాడిని పిచ్చివాడిలాగా చేయడం, మతం మారితేనే పెళ్లి చేసుకుంటానని నిబంధన విధించడం. తద్వారా హిందూ యువకుడ్ని మతం మార్చడం జరుగుతుంది. ఇక్కడ గమనించాల్సిందేంటంటే హిందూ అమ్మాయి ముస్లిం అబ్బాయిని ప్రేమించినా? హిందూ అబ్బాయి ముస్లిం అమ్మాయిని ప్రేమించినా? హిందువులే మత మార్పిడికి గురవుతున్నారు. ఈ ప్రమాదాన్ని మనం పసికట్టకపోతే, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

6. పీరీల పండగ పేరుతో, దర్గాల పేరుతో, బాబాల పేరుతో, హిందూ స్త్రీలను చెడు దృష్టితో చూడటం, వారిని మభ్యపెట్టి లోబర్చుకున్న ఉదంతాలు ఎన్నో........కానీ ఈ కుట్రలను తెలుసుకోలేని మూర్ఖులు హిందువులు. పీర్ల పండగకి కానీ, మసీదులలోకి కానీ ముస్లిం స్త్రీలు వెళ్లారు. మెదడులేని హిందూ స్త్రీలే వెళ్లి ఆపదలు కొని తెచ్చుకొంటున్నారు. ఇక్కడ తప్పు ముస్లింలది కానే కాదు తెలివి లేని హిందువులదే. ఈమధ్య వారు ఉపయోగిస్తున్న మరో అస్త్రం సహాయం మతసామరస్యం హిందూ అమ్మాయిల పెళ్లికి సహకరించినట్లే సహకరించి ఆ కుటుంబాలని తమ నియంత్రణలోకి తీసుకోవటం.7. మతసామరస్యం పేరుతో కొన్నిచోట్ల అయ్యప్ప స్వాములకు భోజనాలు ఏర్పాటు చేసి అందులో తమ మతపెద్దల చేత ఉపన్యాసాలు ఇప్పించి మానసిక బలహీనుల్ని తమ వైపు తిప్పుకొని, తమ కనుకూలంగా మార్చుకొని, లవ్ జీహాదును కొనసాగిస్తున్నారు. ఇక్కడ జాగ్రత్తగా ఉండాల్సింది హిందువులే........తమ పిల్లలకి, ఇరుగు పొరుగు వారికి, తమ సామాజిక వర్గానికి,ఈ విపత్తును గురించిన అవగాహన కల్పించాల్సింది హిందూ సమాజమే.

**జైహింద్, జై భారత్**



వ్యాసకర్త
రుద్రోజు శ్రీనివాస్
సామాజిక కార్యకర్త, కరినగర్
+91 9440 763 351



## ప్రపంచ మలేరియా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతంగల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో కలసి ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి గోవర్ధన్ మాట్లాడుతూ.. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు, వాటి వలన పలు జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. మలేరియాను తరిమికొడాద్దామని గ్రామస్తుల కు తెలియజేశారు. ఇంటి యజమానులతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలలోని నీటి నిలువలు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. 2030 సం.నాటికి మలేరియా నిర్మూలనకు మనమందరం కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరణ్, సూపర్వైజర్ జ్యోతి, ఏఎన్ఎంలు ప్రమీల,రాజమని, ఏఎల్.హెచ్.పిలు. ఆశా కార్యకర్తలు కళావతి రేఖ తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజల నుంచి ఫిర్యాదులు, నివేదికలు కోరిన కమిషన్

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** బీఆర్కే భవన్ వద్ద ఏర్పాటు చేసిన బాక్సులో ఫిర్యాదులు, నివేదనలు, దాఖలు చేసేందుకు మే 31వ తేదీ వరకు గడువు ఇచ్చారు. పోస్టు ద్వారా కూడా ఫిర్యాదులు పంపించడానికి అవకాశం కల్పించారు. తగిన సాక్ష్యాలు, ప్రమాణ పత్రంలేని అఫిడవిట్లను తిరస్కరిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజల నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఫిర్యాదులు, నివేదికలను కోరింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా బహిరంగ ప్రకటన జారీ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై కమిషన్‌కు సాక్ష్యాధారాలతో అఫిడవిట్లు సమర్పించవచ్చునని పేర్కొన్నారు. బీఆర్కే భవన్ వద్ద ఏర్పాటు చేసిన బాక్సులో ఫిర్యాదులు, నివేదనలు, దాఖలు చేసేందుకు మే 31వ తేదీ వరకు గడువు ఇచ్చారు. పోస్టు ద్వారా కూడా ఫిర్యాదులు పంపించడానికి అవకాశం కల్పించారు. తగిన సాక్ష్యాలు, ప్రమాణ పత్రంలేని అఫిడవిట్లను తిరస్కరిస్తామని తెలిపారు.